స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రధాన శాఖ, రాజంపేట, అన్నమయ్య జిల్లా

A/C No.s. 1) 36911745182 (Home Top up), 2) 38421521741 (Home Topup)

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అనుబంధం చట్టం IV క్రింద- నిబంధన 8(1) మరియు (2)

క్రింది సంతకందారుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, రాజంపేట, అన్నమయ్య జిల్లాకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 3తో చదువుకొనేలా సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రస్తులగు **మందా నరసింహులు, తండ్రి : ఎమ్. వెంకట సుబ్బయ్య, డోర్ నెం.4/2838, వినాయక నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా. సహ-ఋణగ్రహీతలు: 1. శ్రీమతి మందా నాగేశ్వరమ్మ, భర్త: ఎమ్. నరసింహులు, డోర్ నెం.4/2838, వినాయక నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా. 2. శ్రీ మందా వెంకట సుబ్బయ్య, తండ్రి: ఎమ్. నరసింహులు, డోర్ నెం.4/2838, వినాయక నగర్, రాజంపేట, అన్నమయ్య జిల్లా.** వారికి తేది.19.08.2023 నాటి డిమాండు నోటీసులో వివరించిన బకాయిలు మొత్తం తేది.19.08.2023 నాటికి 1. రూ॥28,07,450/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఏడు వేల నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే) 2. తేది.19.08.2023 నాటికి రూ॥20,13,598/- (అక్షరాల ఇరవై లక్షల పదమూడు వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) (ఏవైన చెల్లింపులు ఉంటే వాటిని మినహాయించి) తిరిగి చెల్లించవలసినదిగా నోటీసు ఇవ్వడమైనది. మీరు 20.08.2023 నుండి గల అదనపు వడ్డీ మొత్తాన్ని మరియు సంబవించే ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥గు వాటిని కూడా సదరు నోటీసు ఇచ్చిన తేది నుండి గల 60 రోజులలోగా చెల్లించవల్సియుండును.

ఋణగ్రస్తుడు సదరు బకాయిమొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల క్రింది సంతకందారుడు దిగువ వివరించిన ఆస్తిని, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు ఆస్తిని **తేది.06.11.2023**న నిర్మయాత్మక స్వాధీనం చేసుకొన్నట్లుగా తెలుపుటకు ఋణగ్రస్తుడు/గ్యారంటీదార్లు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం జరుపరాదని, ఒకవేళ ఎవ్వరైన సదరు ఆస్తి తో వ్యవహారం జరిపినచో **భారతీయ స్టేట్ బ్యాంక్, ప్రధాన శాఖ, రాజంపేట, అన్నమయ్య జిల్లా వారి బకాయి మొత్తం 1. రూ॥28,07,450/- 2. రూ॥20,13,598/- (ఏవైన చెల్లింపులు ఉంటే వాటిని మినహాయించి)** మరియు ఒప్పంద రేటు ప్రకారం గల అదనపు వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥ వాటిపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని ముఖ్యంగా ఋణగ్రస్తుడు/ గ్యారంటార్లు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

తనఖా ఉంచిన ఆస్తి వివరాలు

కడప జిల్లా, మండలము మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము, రాజంపేట గ్రామ పొలము, రాజంపేట టౌన్, వినాయక నగర్, కూచివారిపల్లి గ్రామ పంచాయతి, దిగువ బసినాయుడుగారిపల్లి, సర్వే నెం.779/3, డోర్ నెం.4/283-1 నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్టు ఫ్లోర్ కలిగి ఉన్న భవనము. **డాక్యుమెంట్ నెం.582/2006, తేది:14/04/2006** ప్రకారము ఈ ఆస్తి **మందా నరసింహులు, తండ్రి: మందా వెంకట సుబ్బయ్య గారికి చెందినది.**

స్థలము కొలతలు:

తూర్పు-పడమర: ఉత్తరము 99 లింకులు (19.91 మీటర్లు)
దక్షిణము 96 లింకులు (19.31 మీటర్లు)

ఉత్తరము-దక్షిణము: తూర్పు 24 1/2 లింకులు (4.92 మీటర్లు)
పడమర 25 1/2 లింకులు (5.12 మీటర్లు)

హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: లక్ష్మమ్మకు చెందిన స్థలము, ఉత్తరము: మందల కొండయ్యకు చెందిన స్థలము, దక్షిణము: నల్లబోతుల సుబ్బమ్మకు చెందిన స్థలము.

మొత్తము విస్తీర్ణము: 117.97 చ॥గజలు.

నిర్మాణ పరిధి: గ్రౌండ్, ఫస్టు మరియు రెండవ ఫ్లోరు. మొత్తం సైట్ ఏరియ 98.44 చ॥మీటర్లు అందులో ఒక్కో ఫ్లోరు ఏరియా 65.35 చ॥మీ.

తేది: 06.11.2023
స్థలము:రాజంపేట

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి


ఎమ్మెల్యే కొరముట్ల


మేడామల్లికార్జునరెడ్డి

రైల్వేకోడూరు అర్బన్ / రాజంపేట : దీపావళి సందర్భంగా ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆకాంక్షించారు. వారి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటంలోని గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20 తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలను నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన వారికి వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం

నందలూరు (రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధమైంది. విషయం గుర్తించిన ఇంటి యాజమాని గొబ్బిళ్ల పెంచలయ్య రాజంపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనా స్థలాని చేరుకొని మంటలను అదుపు చేశారు.

మోడీ ఒక వర్గానికి కొమ్ము కాయడం తగదు

రాజంపేట రూరల్ : సుప్రీం కోర్టులో ఉన్న ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన అంశంపై ఎన్నికలలో లబ్ధి కోసం ప్రధాని నరేంద్రమోడీ ఒక వర్గానికి కొమ్ము కాయడం తగదని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఆదర్శప్రాయుడు అబుల్ కలాం ఆజాద్

రాయచోటి అర్బన్ : భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందరికి ఆదర్శప్రాయుడని వైఎస్సార్‌సీపీ నాయకుడు హబీబుల్లాఖాన్ అన్నారు. శనివారం ఎంపీడీఓ సభా భవనంలో ఆల్‌మేవా ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆజాద్ తనజీవితాన్ని దేశసేవ కోసం, విద్య ఉన్నతికోసం త్యాగం చేశారన్నారు. ఆల్‌మేవా జిల్లా అధ్యక్షుడు జుబేర్‌అలీఖాన్ మాట్లాడారు. కార్యక్రమంలో మల్లూరు సర్పంచ్ నజీర్‌బాషా, పలు సంఘాల నాయకులు మహమ్మద్‌అలీ, ఇలియాస్, జక్రియా, మున్వర్, గఫార్, మహమ్మద్ హాషిం, సిబాతుర్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు. సాయి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఏడీ సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ వి.బాలాజి తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిటౌన్ : విద్యావేత్తగా, పత్రికా సంపాదకుడిగా, సంఘసంస్కర్తగా, విద్యాశాఖ మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధిడిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప దార్శనికుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి అంకం శివారెడ్డి అన్నారు. రాయచోటిలోని ఎస్టీయూ కార్యాలయంలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్టీయూ నాయకులు వై. రవీంద్రారెడ్డి, ఏ. శివశంకర్‌రెడ్డి, మురళికుమార్, రామాంజులు, వాసుదేవరెడ్డి, అంజాద్ బాషా, సుధాకర్, శివారెడ్డి, రెడ్డెయ్య, శివశంకర్, నాగరాజ పాల్గొన్నారు.

ఏపీఎస్పీ బెటాలియన్‌లో..

సిద్దవటం : ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో మౌలానా ఆజాద్ జయంతి వేడుకలను నిర్వహించామని అడిషనల్ కమాండెంట్ కె. ప్రభుకుమార్ తెలిపారు. అసిస్టెంట్ కమాండెంట్లు వి. కేశవరెడ్డి, కె. వెంకట్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

రాయచోటి డిగ్రీ కళాశాలలో..

రాయచోటి : రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హర్షలత పంకజ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.